www.aksharadarbar.com
మంగళవారం 12, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :38 | సంపుటి :02 | పేజీలు : 06 | వెల : 05

అర్హులందరికీ రేషన్ కార్డులు

- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- కొత్తగా 14 బీసీ కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు
- ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్ కమిటీ
- 2008 డీఎస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేల్

2

అరూరి దారెటు?

- ఎటూ తేల్చుకోలేకపోతున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే
- కేంద్రమంత్రి అమిత్‌షాతో భేటీ
- కమల దళంలో చేరే అవకాశం?
- వరంగల్ ఎంపీ బరిలో నిలిచేందుకు కసరత్తు..

4

బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. కొంతకాలంగా ఆయన గులాబీ పార్టీని వీడి బీజేపీలో చేరుతారని జోరుగా ప్రచారం జరిగింది. ఒకానొక దశలో ప్రధాని మోదీ సమక్షంలో బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న తరుణంలో చివరి నిమిషంలో ఆయన చేరికకు బ్రేక్ పడింది. అప్రమత్తమైన బీఆర్ ఎస్ అధిష్ఠానం మాజీ ఎమ్మెల్యే అరూరితో మాట్లాడి వరంగల్ టిక్కెట్ తనకే కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో వెనక్కితగ్గినట్లు తెలిసింది. అయితే, కొద్ది రోజులుగా సైలెంట్ గా ఉన్న అరూరి మంగళవారం హైదరాబాద్ లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలవనున్నట్లు ప్రచారం జరగడం చర్చనీయాంశంగా మారింది.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

వరంగల్ లో 'చీటి' పెట్టుబడులు!

కాంట్రాక్టు ఫీల్డ్ లోకి ఓ ఫైనాన్స్ కంపెనీ ఓనర్

- సదరు కంపెనీలో నెలవారీ చీటీలు వేసిన మాజీ ఈఎన్సీ
- ఆ తర్వాత భాగస్వాములైన ఫైనాన్స్ కంపెనీ యజమాని, మురళీధర్ తనయుడు
- ఇద్దరు కలిసి ఇరిగేషన్ శాఖలో రూ.కోట్ల కాంట్రాక్టు పనులు
- విచారణలో వెలుగులోకి వస్తున్న మాజీ ఈఎన్సీ వ్యవహారం
- మాజీ ఎమ్మెల్యేలతో లింకుపైనా ఆరా

అక్షర దర్బార్, నిఘా విభాగం : చీటీ మురళీధర్ రావు. నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్సీ)గా పని చేశారు. ఎక్స్ టెన్షన్ పై సుదీర్ఘ కాలం పాటు ఇరిగేషన్ శాఖలో విధులు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలతో ఇటీవల రాజీనామా చేశారు. 2013లో రిటైర్ అయిన మురళీధర్ రావు ఎక్స్ టెన్షన్ పై సుమారు పదేళ్లపాటు ఇరిగేషన్ ఈఎన్సీగా బాధ్యతలు నిర్వహించారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల్లో ప్రపంచంలోనే అతిపెద్దదైన కాళేశ్వరం డిజైనింగ్ సహా తెలంగాణ రాష్ట్రంలోని అనేక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పనిచేశారు. ఈయన ఈఎన్సీగా ఉన్న సమయంలో కొద్ది నెలల క్రితం కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఆ తర్వాత ఈ ప్రాజెక్టులో భాగమైన అన్నారం బ్యారేజీ కూడా దెబ్బతిన్నట్లు బయటపడింది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఆరోపణలు వెల్లువెత్తాయి.

–మిగతా 2వ పేజీలో..

కాంగ్రెస్ వైపు కడియం చూపు ?

ఉమ్మడి వరంగల్ లో వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు



ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు కారు దిగి కాంగ్రెస్, కమలం గూటికి చేరుకున్నారు. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సైతం కాంగ్రెస్ వైపు చూస్తున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చానీయాంశంగా మారింది. ఇప్పటికే కడియం సన్నిహితులు కొందరు కాంగ్రెస్ లో చేరారు.. ఉమ్మడి వరంగల్ జిల్లాలో గతంలో తెలుగు దేశంలో పని చేసిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. త్వరలో కడియం కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే ప్రచారం తెరపైకి వచ్చింది. ఆయన కారు దిగి హస్తం గూటికి చేరుకుంటే ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ కు మరింత నష్టం కలగనుంది.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

వరంగల్‌లో 'చీటీ' పెట్టుబడులు!

- కాంట్రాక్టు ఫీల్డ్ లోకి ఓ ఫైనాన్స్ కంపెనీ ఓనర్
- సదరు కంపెనీలో నెలవారీ చీటీలు వేసిన మాజీ ఈఎన్సీ
- ఆ తర్వాత భాగస్వాములైన ఫైనాన్స్ కంపెనీ యజమాని, మురళీధర్ కొడుకు
- ఇద్దరు కలిసి ఇరిగేషన్ శాఖలో రూ.కోట్ల కాంట్రాక్టు పనులు
- విచారణలో వెలుగులోకి వస్తున్న మాజీ ఈఎన్సీ వ్యవహారం
- మాజీ ఎమ్మెల్యేలతో లింకుపైనా ఆరా

మొదటి పేజీ తరువాయి..

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓటమి పాలు కావడం, కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి కొలువు తీరడంతో రాజకీయ వాతావరణ ఒక్కసారిగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనే కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుపై పలు ఆరోపణలు సంధించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టు నిర్మాణంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ప్రధానంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడం, అన్నారం బ్యారేజీ దెబ్బతిన్న అంశాలను కేంద్రంగా చేసుకుని మొత్తం ఈ ప్రాజెక్టు నిర్మాణంపై దృష్టి సారించింది. డొల్లతనం బయటపడిందని ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులపై విచారణ చేపట్టింది. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ ను రంగంలోకి దింపింది. ఈ నేపథ్యంలో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించిన రికార్డులు, దస్త్రాలు స్వాధీన పరచుకొని విచారణ జరుపుతున్నారు. ఇప్పటికే మేడిగడ్డ, అన్నారం వంటి బ్యారేజీల నిర్మాణ పనులపై ప్రభుత్వానికి ప్రాథమిక నివేదికను అందజేశారు. డిజైన్, నాణ్యత, నిర్వహణ లోపించడమే కారణమని నివేదికలో తెలిపారు. దీంతో ఇటీవల నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) చీటీ మురళీధరరావును రాజీనామా చేయాలని ఆదేశించిన ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లును సర్వీసు నుంచి తొలగించింది. ప్రభుత్వ ఆదేశాలతో మురళీధర్ రావు గత నెలలో ఈఎన్సీగా రాజీనామా చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై విచారణ మరింత వేగవంతం చేసింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల ప్రయోజనం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుతుండగా ఉద్దేశపూర్వకంగానే కావాలని దీనిపై రాద్ధాంతం చేస్తుందని బీఆర్ఎస్ పేర్కొంటుంది. ఈ క్రమంలో కొద్దిరోజుల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నేతలతో మేడిగడ్డను సందర్శించారు. కుంగిన పిల్లర్లను పరిశీలించి కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతిమయమని, గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఏటీఎం మాదిరిగా వాడుకుందని అన్నారు. ఆ తర్వాత బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, పార్టీ నేతలతో చలో మేడిగడ్డ కార్యక్రమం నిర్వహించి రానున్న వాన కాలంలో మేడిగడ్డ బ్యారేజీ కొట్టుకుపోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని పేర్కొన్నారు. ఈ పరిణామాలతో ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి పని చేసిన ఇరిగేషన్ ఇంజనీర్ల అవినీతి, అక్రమాలపై తమ దృష్టికి వచ్చిన అంశాలకు సంబంధించి ప్రభుత్వ నిఘా విభాగాల అధికారులు విచారణ జరుపుతున్నట్లు తెలిసింది.

చిట్ ఫండ్, ఫైనాన్స్ కంపెనీలో...

ప్రస్తుతం రాజకీయ వివాదానికి కేంద్ర బిందువుగా మారిన కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణంలో విధులు నిర్వర్తించిన ఇరిగేషన్ ఇంజనీర్లలో పలువురు గతంలో వరంగల్ లో పనిచేశారు. వీరిలో ఈ ప్రాజెక్టుకు కీలకంగా వ్యవహరించిన మాజీ ఈఎన్సీ మురళీధర్ రావు ఒకరు. నిఘా విభాగాలకు అందిన సమాచారం ప్రకారం.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఆయన 1995 నుంచి పదేళ్ల వరకు ఎస్సారెస్పీ ప్రాజెక్టు స్టేజి వన్, టూ లో పనిచేశారు. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్ లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించారు. అత్యంత ప్రామాణికమైన ఇంజనీర్, టెక్నికల్ నిపుణులు అనే పేరు పొందారు. ఎలాంటి సమస్య అయినా పరిష్కరిస్తారని ఇరిగేషన్ లో ఇంజనీర్లు చెప్పుకుంటారు. చీఫ్ ఇంజనీర్ గా పదోన్నతి పొందిన తర్వాత మీడియం ఇరిగేషన్ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2009 నుంచి 2012 వరకు సీఈగా పని చేశారు. 2013లో ఉద్యోగ విరమణ పొందాక అప్పట్లో ప్రభుత్వం నుంచి ఎక్స్ టెన్షన్ పొందారు. ఆ తర్వాత ఇటీవల రాజీనామా చేసే వరకు ఎక్స్ టెన్షన్ పై ఇరిగేషన్ శాఖ ఈఎన్సీగా వ్యవహరించారు. ఆయన వరంగల్ లో పనిచేసిన సమయంలో హనుమకొండలోని ఓ చిట్ ఫండ్స్ అండ్ ఫైనాన్స్ కంపెనీ ఎండీతో సాన్నిహిత్యం ఏర్పడింది. సదరు ఫైనాన్స్ కంపెనీలో పెట్టుబడులు పెట్టారు. ఆ ఫైనాన్స్ కంపెనీ యజమాని కొడుకు, మురళీధర్ కొడుకు వ్యాపారంలో భాగస్వాములు అయ్యారని నిఘా విభాగాలకు సమాచారం అందినట్లు తెలిసింది.

రూ.కోట్లలో కాంట్రాక్టులు..

ఫైనాన్స్ కంపెనీ యజమాని కొడుకు, మురళీధర్ కాంట్రాక్ట్ సంస్థ పేరుతో ఇరిగేషన్ శాఖలో రూ.కోట్ల పనులు చేశారు. తన కొడుకు భాగస్వామిగా ఉన్న ఈ సంస్థకు మురళీధర్ తన వంతు సహకారాన్ని అందించారు. తన పలుకుబడితో పాలమూరు, సీతారామ ప్రాజెక్టుల్లో పెద్ద మొత్తంలో రూ.కోట్ల కాంట్రాక్టు పనులను ఇప్పించారు. మురళీధర్ ఈఎన్సీగా రాజీనామా చేశాక ఆయన ఇరిగేషన్ శాఖలో ఉన్న సమయంలో వచ్చిన ఆరోపణలపై లోతుగా విచారణ జరుగుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో మురళీధర్ పెట్టుబడులు పెట్టారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న హనుమకొండ ఫైనాన్స్ కంపెనీ యజమానికి చెందిన కాంట్రాక్టు సంస్థ పేరుతో మాజీ ఎమ్మెల్యేలు కూడా రూ.కోట్ల పనులు చేశారని విచారణలో బయటపడినట్లు సమాచారం. విచారణలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తుండటం పట్ల ఇరిగేషన్ శాఖలో 'హర్షం' వ్యక్తం అవుతోంది.

అర్హులందరికీ రేషన్ కార్డులు

- ప్రతి నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- కొత్తగా 14 బీసీ కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు..
- ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్ కమిటీ
- 2008 డీఎస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేల్

అక్షర దర్బార్, హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం క్యాబినెట్ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు సీఎం రేవంత్, మంత్రులు ఆమోదం తెలిపారు. ఈ భేటికి సంబంధించిన వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ మీడియాకు తెలిపారు.

కీలక నిర్ణయాలివే...

- ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు
- పార్టీలకు అతీతంగా పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు
- మొదటి విడతలో రూ.22,500 కోట్లతో 4.50 లక్షల ఇండ్లు
- తెల్ల రేషన్ కార్డులకు ఆమోదం
- కొత్తగా 14 బీసీ కులాలకు కార్పొరేషన్ల ఏర్పాటు
- మహిళా సంఘాలు చేసిన వస్తువుల బ్రాండింగ్ కోసం ఓఆర్ఆర్ చుట్టూ 30 ఎకరాల స్థలం
- గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ఇరిగేషన్ అవకతవకలపై విచారణ కోసం జస్టిస్ పినాకిని చంద్ర ఘోష్ కమిటీ
- వంద రోజుల్లో ఇరిగేషన్ పై విచారణకు క్యాబినెట్లో నిర్ణయం
- 16 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు
- ముదిరాజ్, యాదవ కుర్మ, లింగాయత్, పద్మశాలి, పెరిక, బలిజ, రెడ్డి, వైశ్య, మాదిగ, ఉపకులాల, మాల, ఉపకులాలు, ఏకలవ్య, బంజారా, ఆదివాసీల కోసం ప్రత్యేక కార్పొరేషన్ల ఏర్పాటు
- గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు
- 2008 డీఎస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేల్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయం.
- వేసవిలో తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా జాగ్రత్త తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
- మహిళా సాధికారత కోసం 15 అంశాలతో ప్రత్యేక కార్యక్రమం కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తెలిపారు.

కేబినెట్ భేటీ అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో ఏమన్నారంటే..

"ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రులందరం ఒక టీమ్గా పని చేస్తున్నాం. మేము ఎన్నికల కోసం నిర్ణయాలు తీసుకోవడం లేదు. ప్రజల కోసం నిర్ణయాలు తీసుకుంటున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే చెప్పినవి చేస్తున్నాం. బావబామ్మర్దులు(కేటీఆర్, హరీష్ రావును ఉద్దేశించి) జాగ్రత్తగా మాట్లాడాలి. ఇకనైనా బీఆర్ఎస్ నేతలు ప్రతిపక్ష పాత్ర పోషించాలి. గులాబీ నేతలు రోజూ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఊరుకోం. వారు మాట్లాడకపోతే మేము ఆర్థిక క్రమశిక్షణతో ఉంటాం. మాజీ సీఎం కేసీఆర్ లక్ష అబద్దాలు చెప్పాడు'' అని మంత్రి కోమటి రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గంజాయి స్మగ్లర్ల అరెస్టు

అక్షర దర్బార్, హనుమకొండ : హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి స్మగ్లింగుకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ.. సోమవారం మధ్యాహ్నం హన్మకొండ ఎస్సై సతీష్ తన సిబ్బందితో పబ్లిక్ గార్డెన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా జున్ను మనోహర్ 440 గ్రాముల గంజాయితో పట్టుబడ్డాడు. నిందితుడిని విచారించగా, నగరానికి చెందిన కశ్యప్, మనోహర్ ఇద్దరు కలిసి భద్రాచలానికి చెందిన పవన్ వద్ద గంజాయి పట్టుకుని వచ్చి నగరంలో పలువురికి విక్రయించినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం కశ్యప్ ఇంటి దగ్గర అతడి కారును పరిశీలించగా 1240 గ్రాముల ఎండు గంజాయి లభించింది. పోలీసులు కారును సీజ్ చేసి, వారిపై కేసునమోదు చేశారు. సమావేశంలో హనుమకొండ ఇన్ స్పెక్టర్ వై.సతీష్, ఎస్సై సతీష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు మల్హర్ లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటన

అక్షర దర్బార్, మల్హర్ : మల్హర్ మండలంలో బుధవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు మంగళవారం తెలిపారు. మండలంలోని మల్లారం గ్రామంలో కస్తూర్బా పాఠశాలలో అదనపు గదుల ప్రారంభోత్సవం, ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన, తాడిచర్లలో నూతన తహసీల్దార్ కార్యాలయ భవనం, అంగన్ వాడీ స్కూల్ కమ్యూనిటీ హాల్, ప్రైమరీ స్కూల్ భవనాన్ని మంత్రి ప్రారంభిస్తారని ఎంపీపీ తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి గదిని, మోటు ఒర్రె మరమ్మతు పనులు, గ్రంథాలయ భవనం, ఆర్అండ్ఆర్ సైట్ లో విద్యుత్ మరమ్మతు పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అభివృద్ధి సంక్షేమంపై సమావేశం నిర్వహిస్తారని ఎంపీపీ తెలిపారు.

హెరిటేజ్ వాక్ ను జండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

- కలెక్టర్ భవేష్ మిశ్రా
- పాండవుల గుట్ట వద్ద జియో హెరిటేజ్ అవగాహన సదస్సు

వారసత్వ సంపదను కాపాడుకోవాలి

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రాచీన వారసత్వ సంపదను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రేగొండ మండలం పాండవుల గుట్ట వద్ద నిర్వహించిన జియో హెరిటేజ్ అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని, హెరిటేజ్ వాక్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ మనదేశంలో 174 ఏళ్ళ కిందనే జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఏర్పడిందన్నారు. దేశంలో 90 పురాతన ప్రాంతాలను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించిందని అందులో మన జిల్లాలోని పాండవుల గుట్ట కూడా ఉందని అన్నారు. హిమాలయాల కంటే ముందుగానే పాండవుల గుట్ట ఏర్పడినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయని తెలిపారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ జాతీయ భూ విజ్ఞాన వారసత్వ సంపదను సంరక్షించడానికి అనేక చట్టాలను రూపొందించుకుంటున్నామని అన్నారు. పాండవుల గుట్ట 168.5 కోట్ల సంవత్సరాల క్రితం ఇసుక రేణువుల ద్వారా ఏర్పడిందని, ఇది దేశంలోనే ఏకైక అద్భుతమైన ప్రాంతం అని 150 మీటర్ల ఎత్తుతో 3 నుండి 7 కిలోమీటర్ల పొడవు ఉత్తర, దక్షిణ ధ్రువాల వైపు ఏర్పడిందన్నారు. చారిత్రక ఆధారాల ప్రకారం పాండవుల గుట్టలో రాష్ట్రకూటులు, పాండవులు నివాసం ఉన్నట్లు చరిత్ర చెబుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి వసంత, ఎంపీపీ పున్నం లక్ష్మి, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత 'చల్లా'కు లేదు

మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

అక్షర దర్బార్, పరకాల : కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీను అధర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై తీవ్రంగా ధ్వజమెత్తారు. పరకాలలో పదేళ్లుగా అధికారంలో ఉండి.. నీ స్వార్థ ప్రయోజనాల కోసమే పనిచేశావని, పరకాలను అభివృద్ధి కాకుండా చేసిన వ్యక్తిగా నీవు చిరస్థాయిగా గుర్తుంటావని విమర్శించారు. మీ అన్యాయాలను, అక్రమాలను భరించలేకనే నియోజకవర్గ ప్రజలు నిన్ను రాజకీయ సమాధి చేశారని అన్నారు. నర్సంపేటను ఎంత అభివృద్ధి చేశారో అంతకు మించి పరకాలను ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభివృద్ధి చేస్తారని అన్నారు. ఇంకోసారి కాంగ్రెస్ పార్టీని, ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, కౌన్సిలర్ జయమ్మ, మాజీ ఎంపీపీ వంటేరు రామ్మూర్తి, రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు దొమ్మటి పరామర్శ..

అక్షర దర్బార్, పరకాల : రేగొండ మండలం చెన్నాపూర్ సమీపంలో సోమవారం కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను టిప్పర్ ఢీకొన్న ఘటనలో పరకాల పట్టణానికి చెందిన 17 మంది కూలీలు గాయపడ్డారు. కాగా, మంగళవారం బాధితులు బొచ్చు సాంబలక్ష్మి, బొచ్చు కొమురమ్మ, బొచ్చు జయ, బోచ్చు పెద్ద లక్ష్మిని పీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య పరామర్శించారు. అదేవిధంగా ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన బొచ్చు చందర్ ను పరామర్శించారు. కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, ఒంటేరు సారయ్య, అనిల్, సదానందం గౌడ్, పసుల రమేష్, రఘుపతి గౌడ్, ఏకు రాజు, చిన్నల గోపీనాథ్, ఒంటేరు శ్రవణ్ కుమార్, మాజీ ఎంపీపీ ఒంటేరు రామ్మూర్తి, మంద నాగరాజు, బొమ్మగంటి చంద్రమౌళి, గూడెల్లి సదన్, దుబాసి వెంకటస్వామి, పసుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న దొమ్మటి సాంబయ్య

మైసంపల్లిలో జీరో బిల్ అందిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

పేదల ప్రభుత్వం కాంగ్రెస్..

నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం కాంగ్రెస్ అని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం దుగ్గొండి మండలంలోని మైసంపల్లి గ్రామంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు జీరో బిల్ అందజేశారు. కార్యక్రమంలో దుగ్గొండి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేముల ఇంద్రదేవ్, మండల ఉపాధ్యక్షులు లోనే శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు మల్లారావు, కుమారస్వామి, సంపత్, సుదర్శన్, నాయకులు లింగారావు, రేకంపల్లి గ్రామ అధ్యక్షుడు మాదారపు కన్నయ్య, ఇటుకాల రవి, బొల్లంపెల్లి ఆనందం, పోతారపు సంపత్, బోయిని రంజిత్, గంగారపు ఆనందం, బోయిని మల్లయ్య, కొలుగూరి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

జేఏసీ నాయకుడు బొనగాని రవీందర్

అక్షర దర్బార్, దుగ్గొండి : తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలని జేఏసీ నాయకుడు బోనగాని రవీందర్ కోరారు. ఈ మేరకు మంగళవారం దుగ్గొండి తహసీల్దార్ రవిచంద్రా రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల జేఏసీ నాయకులతో కలిసి రవీందర్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి, ప్రకటించిన 250 గజాల ప్రభుత్వ స్థలం, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సదానందం, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు

బీజేపీ నాయకుల చలో హైదరాబాద్

అక్షర దర్బార్, పరకాల : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన విజయసంకల్ప బూత్ కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు భారీగా తరలివెళ్లారు. వాహనాన్ని ఆ పార్టీ ముఖ్య నేతలు పగడాల కాళీ ప్రసాద్ రావు, పెసరు విజయ్ చందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కన్వీనర్ మూల్క ప్రసాద్, గొట్టిముక్కుల రాంబాబు, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, పట్టణ ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఆకుల రాంబాబు, ఆకుల రాజేందర్, బూత్ అధ్యక్షుడు దాసరి వెంకటేశ్వర్, రామకృష్ణ, గాజుల రంజిత్, లక్క సతీష్, సతీష్, మహిళా నాయకురాలు వేలిశెట్టి శారద తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి బస్సు ప్రారంభించిన డాక్టర్ కాళీ ప్రసాద్ రావు

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

సింగరేణి అతిథి గృహానికి శంకుస్థాపన చేస్తున్న ఉప ముఖ్యమంత్రి

- ఈ ఏడాది 1900 ఉద్యోగాల భర్తీ..
- నూతన గనుల ఏర్పాటుకు కృషి
- సింగరేణిలో బీసీ లైజన్ ఆఫీసర్ నియామకం
- మరో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- 800 మెగావాట్ల ప్లాంటుకు త్వరలో శంకుస్థాపన
- హైదరాబాదులో సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

సింగరేణిలో ఉపాధి కల్పనే ధ్యేయం..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పన ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని.. మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం హైదరాబాద్ బంజారా హిల్స్ లో నిర్మించనున్న సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 134 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణికి హైదరాబాదులో అతిథి గృహం లేకపోవడం బాధాకరమని, కార్మికులు, అధికారుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతానికి చెందిన తనకు ఈ అతిథి గృహాన్ని ప్రారంభించే అవకాశం లభించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. జైపూర్ లో నిర్వహిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అలాగే రామగుండంలో మరో 800 మెగావాట్ల ప్లాంటును ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం, ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కొత్త గనులను ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలిసి తాడిచర్ల బ్లాకు-2 గనిని సింగరేణికి కేటాయించేందుకు విజ్ఞప్తి చేయగా, కేంద్రం నుండి సానుకూల స్పందన లభించిందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు వీలుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లతో పాటు బీసీ లైజనింగ్ ఆఫీసర్ల నియామకాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్.బలరాం, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు వివేక్, వినోద్, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్ సాగర్ రావు, మాజీ ఎంపీ, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, సింగరేణి ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ డబ్బులను లెక్కిస్తున్న సిబ్బంది

కొడవటంచ హుండీ ఆదాయం రూ.11,58,011

అక్షర దర్బార్, రేగొండ : మండలంలోని కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం హుండీ ఆదాయం 11 లక్షల 58 వేల 11 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో బిళ్ల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆలయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో హుండీలు లెక్కించారు. కాగా, జాతరకు ఇతర మార్గాల ద్వారా మరో రూ.4.35 లక్షలు వచ్చినట్లు ఈవో బిల్లా శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, ప్రధాన అర్చకుడు బుచ్చమాచార్యులు, మాజీ ఆలయ చైర్మన్ మాదాటి అనిత కరుణాకర్ రెడ్డి, అర్చక కమిటీ సభ్యులు ఎం.శ్రీధర్, ఎం.ఓంకార్, డి.కోటేశ్వర్ రావు, సున్నాయిల సుధాకర్, కొముర‌రాజు రవి, కే.జోగెందర్, నాగుల సుదర్శన్, ఎల్.తిరుపతి, గోరంట్ల శ్రావణ్, రవి, సదిరం లక్ష్మి, ఎస్.సంజీవ్ రెడ్డి, పేరాల తిరుపతి, ఇల్లి కళావతి పాల్గొన్నారు.

శ్రీనివాస్ రెడ్డిని సన్మానిస్తున్న ఐజేయూ జిల్లా నాయకులు

ప్రెస్ అకాడమీ చైర్మన్ కు సన్మానం..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : హైదరాబాదులోని దేశోద్ధారక భవన్ లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు విరాహత్ అలీ అధ్యక్షతన నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమి చైర్మన్ కే.శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై ప్రెస్ అకాడమి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి వివరించి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, హెల్త్ కార్డులు అమలయ్యేలా చూడాలని ,జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల శ్రీనివాస్, టెమ్జూ జిల్లా అధ్యక్షుడు కొంకుల సాంబయ్య, బత్తుల మల్లేశం తదితరులు ఉన్నారు.

అరూరి దారెటు!

- ఎటూ తేల్చుకోలేకపోతున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే
- అమిత్ షాతో భేటీ..
- కమల దళంలో చేరే అవకాశం?
- వరంగల్ ఎంపీ బరిలో నిలిచేందుకు కసరత్తు..

అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి : బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. కొంతకాలంగా ఆయన గులాబీ పార్టీని వీడి బీజేపీలో చేరుతారని జోరుగా ప్రచారం జరిగింది. ఒకానొక దశలో ప్రధాని మోదీ సమక్షంలో బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్న తరుణంలో చివరి నిమిషంలో ఆయన చేరికకు బ్రేక్ పడింది. అప్రమత్తమైన బీఆర్ఎస్ అధిష్ఠానం మాజీ ఎమ్మెల్యే అరూరితో మాట్లాడి వరంగల్ టిక్కెట్ తనకే కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో వెనక్కి తగ్గినట్లు తెలిసింది. అయితే, కొద్ది రోజులుగా సైలెంట్ గా ఉన్న అరూరి మంగళవారం హైదరాబాదులో కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలిసినట్లు ప్రచారం జరగడం చర్చానీయాంశంగా మారింది. ఇప్పటికే పలువురు ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కారు దిగి కాంగ్రెస్, కమలం గూటికి చేరుకుంటున్నారు. తాజాగా మరో నేత గులాబీ దళం నుంచి బీజేపీలో చేరుతారని ప్రచారం ఊపందుకుంది. వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా ను మంగళవారం కలిసినట్లు ప్రచారం జరిగింది. బీజేపీలో చేరి కమల దళపతిగా ఆయన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగే అవకాశం ఉందని సమాచారం.

సానుభూతి కలిసొచ్చేనా..?

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయారు. అయితే, ఈ సానుభూతి ఎంపీ ఎన్నికల్లో కలిసి వస్తుందని ఆయన అనుచరులు భావిస్తున్నారు. వరంగల్ ఎస్సీ రిజర్వుడు లోక్ సభ స్థానం నుంచి బలమైన అభ్యర్థిని తమ పార్టీ నుంచి బరిలోకి దింపాలనే బీజేపీ నాయకత్వం భావిస్తున్న క్రమంలో అరూరి రమేశ్ చేరికకు బీజేపీ అధిష్ఠానం మొగ్గుచూపింది. అరూరి ఆర్థిక, అంగ బలం ఉంది. దీనికితోడు మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేత కావడం.. వరంగల్ పార్లమెంట్ పరిధిలో మాదిగ ఉపకులాల్లో ఈ సామాజిక వర్గానికి చెందిన జనాభా అధికంగా ఉండటంతో ఆయన కలిసి వస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, ఆయనను వరంగల్ పార్లమెంట్ బరిలో నిలిపి సీటు కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నది.

ఉద్యమకారులను ఆదుకోవాలి

అక్షర దర్బార్, మల్హర్ : తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు బోయిని రాజయ్య యాదవ్, మల్హర్ రావు మండల అధ్యక్షుడు ముడితనపెల్లి ప్రభాకర్ కోరారు. మంగళవారం హైదరాబాదులో టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎంకు కృతజ్ఞత సమావేశానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఉద్యమకారులు సతీష్, నాగరాజు, వెంకటస్వామి, సారయ్య, భూమయ్య, చాంద్ పాషా, సది, నవీన్, గట్టయ్య, శంకరయ్య, రమేష్, సమ్మక్క, యశోద, కళావతి, రాజేశ్వరి, సరిత ఉన్నారు.

కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జీగా జోడు ప్రదీప్ ముదిరాజ్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : అధికార కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జీగా జోడు ప్రదీప్ ముదిరాజ్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ మన్నే సతీశ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జోడు ప్రదీప్ ముదిరాజ్ మాట్లడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పెట్టం నవీన్, రాష్ట్ర కార్యదర్శి యాంసాని నాగరాజుకు ప్రదీప్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.